Union Bank of India / यूनियन बैंक ऑफ इंडिया

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] ... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.13.07.2023 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

పాలకొల్లు బ్రాంచ్ — ఫోన్ నెం.08814-224482

1 ఋణగ్రహీత : శ్రీ [illegible], తండ్రి : [illegible], డి.నెం.16-10-10, [illegible], పశ్చిమ గోదావరి జిల్లా-534350. హామీదారులు : శ్రీ [illegible], భర్త : వెంకట రామకృష్ణ, డి.నెం.8-12, [illegible], పశ్చిమ గోదావరి జిల్లా-534326
బకాయి మొత్తం : రూ.63,56,832.36 /- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
ఆస్తి -1 నివాసయోగ్యమైన ప్లాటు నెం.1 యొక్క విస్తీర్ణం 299.48 చ.గ.లు హద్దులు : [illegible]
ఆస్తి -2 నివాసయోగ్యమైన ప్లాటు నెం.2 యొక్క విస్తీర్ణం 220.48 చ.గ.లు హద్దులు : [illegible]
ఆస్తి -3 నివాసయోగ్యమైన ప్లాటు నెం.3 యొక్క విస్తీర్ణం 169.87 చ.గ.లు హద్దులు : [illegible]
ఆస్తి -4 నివాసయోగ్యమైన ప్లాటు నెం.4 యొక్క విస్తీర్ణం 271.77 చ.గ.లు హద్దులు : [illegible]
ఈ 4 ప్లాట్ల మొత్తం విస్తీర్ణం 961.60 చ.గ.లు ఆస్తి నెం-1 నుండి ఆస్తి -4 వరకు ఒక్క లాట్‌గా పాల్గొనాలి.
రిజర్వు ధర : రూ.40,67,000/- ధరావత్తు : రూ.4,06,700/-

2 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.71,29,669.91 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : [illegible]
రిజర్వు ధర : రూ.14,40,000/- ధరావత్తు : రూ.1,44,000/-
ఐటమ్ నెం.2 : [illegible]
రిజర్వు ధర : రూ.20,38,000/- ధరావత్తు : రూ.2,03,800/-

3 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.69,67,532/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.41,36,000/- ధరావత్తు : రూ.4,13,600/-

4 ఋణగ్రహీత : [illegible]
బకాయి సొమ్ము : రూ.58,65,604/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.31,50,000/- ధరావత్తు : రూ.3,15,000/-

5 ఋణగ్రహీత : [illegible]
బకాయి సొమ్ము : రూ.63,60,208.22 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.31,50,000/- ధరావత్తు : రూ.3,15,000/-

6 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.70,76,877/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.29,99,000/- ధరావత్తు : రూ.2,99,900/-

7 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.1,03,58,057.73 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.77,35,000/- ధరావత్తు : రూ.7,73,500/-

8 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.63,60,565.78 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.11,67,000/- ధరావత్తు : రూ.1,16,700/-

9 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.73,25,016.51 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.30,25,000/- ధరావత్తు : రూ.3,02,500/-

10 ఋణగ్రహీత : [illegible]
బకాయి సొమ్ము : రూ.65,69,558.10 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.85,00,000/- ధరావత్తు : రూ.8,50,000/-

SME భీమవరం బ్రాంచి, భీమవరం — ఫోన్ నెం.08816-222159

11 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.38,92,951.86 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.43,91,000/- ధరావత్తు : రూ.4,39,100/-

భీమవరం UBI బ్రాంచ్ — ఫోన్ : 08816-229203, 223584

12 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.52,75,518.21 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.44,27,000/- ధరావత్తు : రూ.4,42,700/-

ఏలూరుపాడు బ్రాంచ్ — ఫోన్ : 08816-245379

13 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.13,21,450.38 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.11,70,900/- ధరావత్తు : రూ.1,17,090/-

ఇలపకుర్రు బ్రాంచ్ — ఫోన్ : 08814-2255444

14 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.14,37,988.96 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.12,58,000/- ధరావత్తు : రూ.1,25,800/-

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం — ఫోన్ : 08816-234189

15 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.29,42,509.72 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.26,93,000/- ధరావత్తు : రూ.2,69,300/-

16 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.30,52,670.85 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.31,32,000/- ధరావత్తు : రూ.3,13,200/-

17 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : తేది.30-09-2020 నాటికి రూ.13,74,471.68/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.15,37,000/- ధరావత్తు : రూ.1,53,700/-

18 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.72,50,532.45/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.50,64,000/- ధరావత్తు : రూ.5,06,400/-

19 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.29,97,405.58 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.15,68,000/- ధరావత్తు : రూ.1,56,800/-

20 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.12,64,865.90 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.8,23,000/- ధరావత్తు : రూ.82,300/-

తణుకు బ్రాంచ్ — ఫోన్ నెం.08819-228699, 223299

21 ఋణగ్రహీతలు : [illegible]
బకాయి మొత్తం : రూ.9,56,46,985/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.-1 : [illegible]
రిజర్వు ధర : రూ.5,63,20,000/- ధరావత్తు : రూ.56,32,000/-
ఆస్తి నెం.-2 : [illegible]
రిజర్వు ధర : రూ.60,60,000/- ధరావత్తు : రూ.6,06,000/-
ఆస్తి నెం.-3 : [illegible]
రిజర్వు ధర : రూ.6,46,75,000/- ధరావత్తు : రూ.64,67,500/-

22 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.46,48,033/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.51,70,000/- ధరావత్తు : రూ.5,17,000/-

23 ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.16,21,284/- [illegible]
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.94,95,000/- ధరావత్తు : రూ.9,49,500/-

అత్తిలి బ్రాంచి — ఫోన్ : 08819-255088

24 ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : మెస్సర్స్ [illegible] ఫామ్, ప్రొ : కాకర్ల శ్రీనివాస్, తండ్రి : వెంకటరావు, [illegible], అత్తిలి గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134, ప్రొప్రయిటర్ : శ్రీ కాకర్ల శ్రీనివాస్, తండ్రి : వెంకటరావు, డి.నెం.8-41, [illegible], అత్తిలి గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134, హామీదారులు : 1) శ్రీ కాకర్ల వెంకటరావు, తండ్రి : [illegible], డి.నెం.8-131/1, [illegible], అత్తిలి గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134. 2) శ్రీ [illegible], తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.5-120/ఎ, [illegible] గ్రామం, అత్తిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134. బకాయి మొత్తం : తేది.31-003-2021 నాటికి రూ.25,19,092.28 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, అత్తిలి గ్రామం మరియు మండలం, [illegible] ఆర్ఎస్ నెం.307/6 నందు ఎ 0.38 సెంట్ల విస్తీర్ణంలో [illegible] శ్రీ కాకర్ల శ్రీనివాస్, తండ్రి వెంకటరావు గారి పేరున ఉన్నది. హద్దులు : ఉత్తరం : [illegible], తూర్పు : [illegible] గ్రామానికి వెళ్ళు రోడ్, దక్షిణం : [illegible] గారి సోదరి యొక్క భూమి, పడమర : [illegible] గారి భూమి.
రిజర్వు ధర : రూ.55,89,000/- ధరావత్తు : రూ.5,58,900/-

తుందుర్రు బ్రాంచ్ (09841)

25 ఋణగ్రహీత : 1) మెస్సర్స్ గాయత్రీ పేపర్ ప్లేట్స్, ప్రొప్రయిటర్ : శ్రీ సింగులూరి శేషగిరి, తండ్రి. శ్రీ వీర స్వామి, డి.నెం.1-144, హై స్కూల్ దగ్గర, కరుకువాడ [illegible] గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534207. 2) శ్రీ సింగులూరి శేషగిరి, తండ్రి. శ్రీ వీర స్వామి, డి.నెం.1-154, హై స్కూల్ దగ్గర, కరుకువాడ [illegible] గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534207. హామీదారు : శ్రీమతి సింగులూరి గోపి కృష్ణ, భర్త. సింగులూరి శేషగిరి, డి.నెం.1-154, హై స్కూల్ దగ్గర, కరుకువాడ [illegible] గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534207.
బకాయి మొత్తం : రూ.14,44,794.41 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం నందలి, కరుకువాడ [illegible] గ్రామ పంచాయితీ & గ్రామము యొక్క డి.నెం.1-164 తో గల, ఆర్.ఎస్.నెం.220/10 [illegible] 460 చ.గ.లలో గల 1/4 వ వంతు భాగముగా గల 115 చ.గ.లు మరియు 450 చ.గ.లలో గల 1/4 వ వంతు భాగముగా గల 112.50 చ.గ.లు విస్తీర్ణంతో గల [illegible] భూమి కలిపి మొత్తము 227.50 చ.గ.లు విస్తీర్ణంతో గల నివాస భూమి మరియు అందలి భవనము శ్రీమతి సింగులూరి గోపి కృష్ణ, భర్త. సింగులూరి శేషగిరి పేరున ఉన్న హామీగా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : [illegible] మరియు సత్యనారాయణ యొక్క స్థలము, దక్షిణం : [illegible] యొక్క ఇల్లు, పడమర : దారి, ఉత్తరం : [illegible] యొక్క స్థలము.
రిజర్వు ధర : రూ.8,19,000/- ధరావత్తు : రూ.81,900/-

ఇ-వేలం తేది మరియు సమయం: 13-07-2023 మ.1.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన సవివర నిబంధనలు [illegible] https://ibapi.in [illegible] (బ్యాంక్ యొక్క అమ్మకం ప్లాట్ ఫారం) మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 26-06-2023, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

ఇంటి నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలి



కైకలూరు జగనన్న గ్రీన్ విలేజ్‌లో పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: లబ్ధిదారులు ప్రభుత్వం కేటాయించిన ఇంటి నిర్మాణాల్ని త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సూచించారు. జగనన్న గ్రీన్ విలేజ్‌లో జరుగుతున్న పనులను ఆయన సోమవారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న గ్రీన్ విలేజ్‌లో ఇప్పటికే తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. తక్కువ ఖర్చుతో, నాణ్యత ప్రమాణాలతో ఇంటి నిర్మాణాలకు ఆర్త సంస్థ ముందుకొచ్చిందన్నారు. లబ్ధిదారులకు కేడీసీసీ బ్యాంకు ద్వారా రూ.లక్ష వ్యక్తిగత రుణం అందిస్తున్నామన్నారు.

154 మద్యం సీసాల స్వాధీనం



నిందితుడు, మద్యం సీసాలతో పోలీసులు

కైకలూరు: కొల్లేరు గ్రామాల్లో రూరల్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. ఎస్ఐ గాయత్రీ ఆధ్వర్యంలో జరిపిన తనిఖీల్లో శృంగవరప్పాడు గ్రామానికి చెందని బలే వెంకటేష్ నుంచి 154 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.23,400 ఉంటుందని పోలీసులు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బెల్టు షాపులు నిర్వహించి, అక్రమ మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చెట్ల నరికివేతపై ఫిర్యాదు

భీమడోలు: భీమడోలు సంతమార్కెట్ వద్ద పంచాయతీ పరిధిలోని చెట్లను అక్రమంగా నరికివేసిన వ్యక్తిపై భీమడోలు పంచాయతీ అధికారులు సోమవారం పోలీసులు ఫిర్యాదు చేసారు. సంతమార్కెట్ వద్ద భారీ వృక్షాల్ని పక్కనే ఉన్న వ్యాపారి పెనుగొండ శ్రీనివాస్ పంచాయతీని సంప్రదించకుండా నరికి వేయించాడని గ్రామ కార్యదర్శి ఎస్.ఠాగూర్ భీమడోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నీరు చెట్టు పథకం నిబంధనలకు విరుద్ధంగా శ్రీనివాస్ వాటిని తొలగించాడని ఆయన పేర్కొన్నారు. ఆతనిపై నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

ప్రతాప్‌కు కవిశ్రేష్ఠ అవార్డు ప్రదానం



కవిశ్రేష్ఠ అవార్డు అందుకుంటున్న ప్రతాప్

సఖినేటిపల్లి: మండలానికి చెందిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్‌కు కన్నడ సాహిత్య సంస్థలు కవిశ్రేష్ఠ అవార్డు ప్రదానం చేశాయి. జాతీయ స్థాయిలో ఆయన చేస్తున్న సాహిత్య సేవలను గుర్తించి, ఈ అవార్డు అందించాయి. కర్నాటక రాష్ట్రం మైసూర్‌లో సోమవారం కన్నడ, తెలుగు కవితా గోష్ఠి జరిగింది. దీనిని మైసూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ హాలులో మైసూర్ సాహిత్య దాసోహ, హోయసల కన్నడ సంఘం, సవిగన్నడ పత్రిక బళగ, కన్నడ పరిషత్ సంయుక్తంగా నిర్వహించాయి. తెలుగు సంస్కృతి, తెలుగు, కన్నడ సంప్రదాయాలు, భాషా సంరక్షణ, కవితా నేపథ్యం అనే అంశాలపై డాక్టర్ ప్రతాప్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కార్యక్రమంలో తెలుగు, కన్నడ కవులు, జాతీయ స్థాయి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ వివరాలను ఈ–మెయిల్ ద్వారా ప్రతాప్ స్థానిక విలేకర్లకు తెలిపారు.

మోదీ ప్రశంసలందుకున్న తెలుగు ఫొటోగ్రాఫర్



ప్రధాని మోదీతో ఫొటోగ్రాఫర్ వేణుగోపాల్

కైకలూరు: అమెరికా పర్యటనలో ప్రధాని మోదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఫొటోగ్రాఫర్ వేణుగోపాల్ ప్రసంశలు అందుకున్నారు. వేణుగోపాల్ తండ్రి స్వస్థలం ఏలూరు జిల్లా కైకలూరు. వివరాల్లోకి వెళితే ఏలూరు జిల్లా కైకలూరు శ్యామలాంబ దేవాలయం వద్ద బాబూరావు ఫొటో స్టూడియో నడిపేవారు. ఆయన కై కలూరు హైస్కూల్‌లో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తూ రిటైర్ అయ్యారు. బాబూరావు చిన్నకుమారుడు చిట్టి హైదరాబాదులో ఉంటూ సినిమా పరిశ్రమలో మంచి ఫొటోగ్రాఫర్‌గా పేరుతెచ్చుకున్నారు. చిట్టి కుమారుడు వేణుగోపాల్ కాలిఫోర్నియాలో ప్రభుత్వ ఫొటోగ్రాఫర్‌గా స్థిరపడ్డారు. అమెరికా పర్యటనకు వెళ్ళిన మోదీ ఫొటోలను వేణుగోపాల్ తీశారు. తాను తెలుగు వాడినని చెప్పడంతో మోదీ అభినందించారని సోషల్ మీడియా వేదికగా వేణుగోపాల్ పేర్కొన్నారు.

పిడుగులతో అప్రమత్తం

- వర్షాకాలంలో పొంచి ఉన్న ముప్పు
- అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ



బుట్టాయగూడెం: వర్షాకాలంలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తుంటాయి. ఈ సమయంలో పిడుగులు పడే అవకాశాలూ ఎక్కువే. అయితే ఈ పిడుగు ఎక్కడ పడుతుందో, ఎలా పడుతుందో తెలియని పరిస్థితి. పిడుగు పడిన సందర్భంలో ప్రమాదాలు వాటిల్లి ఒక్కోసారి ప్రాణనష్టం కూడా సంభవిస్తుంటుంది. అదేవిధంగా మెరుపుల ధాటికి గృహోపకరణాలు కూడా కాలిపోతుంటాయి. పిడుగు ప్రభావంతో నష్టం భారీగానే ఉంటుంది. ఈ పరిస్థితుల్లో పిడుగు నుంచి రక్షించుకునేందుకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల శాఖ ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తోంది. సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు.

పిడుగు అంటే..

వాతావరణంలో చోటు చేసుకున్న పరిణామాలతో ఒక్కసారిగా ఆకాశమంతా మేఘావృతమై మెరుపు వేగంతో కాంతి రూపంలో విద్యుత్ నేలకు చేరుకుంటుంది. ఒక్కసారిగా విద్యుదావేశం పెరిగి మేఘాల సమీపంలో వ్యతిరేక విద్యుదావేశం ఉన్నప్పుడు వాతావరణంలోని తేమ, దుమ్ము కారణంగా వాటిలోని స్థిర విద్యుత్ భూమివైపు ప్రవహిస్తుంది. ఒక మిల్లీ సెకన్ కాలంలో మెరుపుతో కూడిన పిడుగు 20 వేల ఆంపియర్ల విద్యుత్ ప్రవాహాన్ని విడుదల చేస్తుంది. అప్పుడు ఏర్పడే విద్యుత్‌క్షేత్ర తీవ్రత మీటరుకు 2 లక్షల ఓల్టులతో సమానం. ఇది భూమి నుంచి ఒకటి నుంచి రెండు కిలోమీటర్ల మేర పొడవు ఉంటుంది. రెండు మేఘాల మధ్య అయితే ఏడు కిలోమీటర్ల నుంచి 140 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. పిడుగులు భూమి మీద పడినప్పుడు వస్తువులను బట్టి నష్ట తీవ్రత ఉంటుంది.

కాపర్ ఎర్త్ ఏర్పాటుతో ప్రమాదానికి చెక్

పిడుగు నుంచి తప్పించుకునేందుకు ఎత్తైన ప్రదేశం నుంచి నేరుగా భూమిలోకి కాపర్ ఎర్త్ (రాగి వైర్‌ను అనుసంధానం చేస్తూ భూమిలోకి పాతాలి) ఏర్పాటు చేయడం ద్వారా దాదాపు కిలోమీటరు దూరంలో పడిన పిడుగును నేరుగా భూమిలోకి ఇదే ఆకర్షించుకుంటుంది. ఎర్త్ వైర్‌ను ఉప్పు, కర్రబొగ్గు, నీటి మిశ్రమాలతో రాగి వైరు కలిగిన రాడ్‌ను భూమి లోపలికి ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలకు చెక్ పెట్టే అవకాశం ఉంటుంది. ఎత్తైన టవర్లు ఏర్పాటు చేసే సమయంలో పలు జాగ్రత్తలు పాటించడంతో పిడుగుపాటు నుంచి తప్పించుకునే అవకాశం ఉంది.

పాటించాల్సిన జాగ్రత్తలు

- వర్షం వచ్చేటప్పుడు చెట్ల కింద ఉండకూడదు. ముఖ్యంగా ఎత్తైన చెట్టు కింద ఉండకూడదు.
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వస్తే రైతులు పొలాల వద్ద బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు.
- లక్షల డిగ్రీల ఉష్ణోగ్రతతో విడుదలయ్యే వేడి ఒక్కసారిగా మనిషిని చేరగానే గుండెపై ప్రభావం చూపుతుంది.
- వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోల్టులు, కెమెరాలు, సెల్‌ఫోన్‌లు దగ్గర లేకుండా చూసుకోవాలి. లేకుంటే రేడియేషన్ తరంగాలకు గురై ప్రమాదం జరిగే అవకాశం ఉంది.
- మెరుపులు, పిడుగుల వల్ల విద్యుత్ ఉపకరణాలు కాలిపోయే అవకాశం ఉంది. ఆ సమయంలో టీవీలకు ఉన్న విద్యుత్ కేబుల్ కనెక్షన్ తొలగించాలి.
- వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. తడి ప్రదేశాల్లో ఉండకపోవడం చాలా మంచిది.

విద్యుత్ శంఖు చక్ర నామాలకు టెండర్ ఖరారు!

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని సన్నిధిలో విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేయతలపెట్టిన శంఖు చక్ర నామాలకు టెండర్ దాదాపుగా ఖరారైంది. వీటిని న్యూ సీసీ సత్రం మీద ఏర్పాటు చేసేందుకు రూ.34.78 లక్షల అంచనాతో ఈ–ప్రొక్యూర్‌మెంట్ ద్వారా పిలిచిన టెండర్లను సోమవారం తెరిచారు. మొత్తం రెండు టెండర్లు దాఖలయ్యాయి. వీటిలో శ్రీ శ్రావణి ఇండస్ట్రీస్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సంస్థ 5 శాతం ఎక్కువగా రూ.36.52 లక్షలకు, విజయం ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థ 18.77 శాతం తక్కువగా రూ.28.25 లక్షలకు టెండర్లు దాఖలు చేశాయి. తక్కువగా ఉన్న విజయం ఇన్‌ఫ్రా టెండర్‌ను ఆమోదించాలని కోరుతూ దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫైలు పంపించామని అన్నవరం దేవస్థానం ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ అజాద్ సోమవారం విలేకర్లకు తెలిపారు. దేవస్థానంలోని న్యూ సీసీ సత్రంలో ఇప్పటికే 42 అడుగుల ఎత్తున విద్యుత్ నామం భక్తులను అలరిస్తోంది. ఒకే ఎత్తులో శంఖు చక్ర నామాలను ఇనుప గొట్టాలతో తయారు చేసి, వాటికి రేకులు అమర్చే పనికి టెండర్ పిలిచారు. వీటి ఏర్పాటుకు మరో రూ.36 లక్షలు ఖర్చవుతుందని ఈఓ తెలిపారు. జాతీయ రహదారి పై, రైళ్లలోను ప్రయాణించే వారికి కూడా ఈ శంఖుచక్ర నామాలు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



మండలంలోని కొమరాడలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని రాయలం, కొమరాడ గ్రామాలలో రూ.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని ఇంతవరకు వందల కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.20 లక్షల నిధులతో క్షేత్రస్థాయిలో ప్రజల సూచనల మేరకు సీసీ రోడ్లను నిర్మించామన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఇంకా ఎక్కడైనా సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు నిర్మించాల్సి వస్తే ఆ ప్రాంత ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేశారని గత నాలుగేళ్ల కాలంలో 98.5 శాతానికి పైగా హామీలు అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ఎన్నికల సమయంలో 600 హామీలు ఇచ్చి తీరా అధికారం చేపట్టాక హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని గుర్తుచేశారు. 2019లో టీడీపీకి రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పి 23 సీట్లకే పరిమితం చేశారని గుర్తుచేశారు. ప్రజా సంకల్పయాత్ర ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 3,456 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకుని నవరత్నాలు మేనిఫెస్టో తయారు చేశారన్నారు. ప్రజలు సీఎం జగన్మోహన్‌రెడ్డిని విశ్వసించడంతో 151 సీట్లను కట్టబెట్టారన్నారు.

విద్యా రంగానికి రూ. 60 వేల కోట్ల ఖర్చు

అధికారం చేపట్టాక ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ అవినీతికి తావు లేకుండా లబ్దిదారుడి ఖాతాల్లో సంక్షేమ ఫలాలు అందించడంతో ప్రతి కుటుంబానికి రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. ప్రతి కుటుంబంలో విద్యావంతులు ఉండాలని ఈ నాలుగేళ్లలో విద్యారంగానికి రూ.60 వేల కోట్ల నిధులను ఖర్చు పెట్టారన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం కార్పొరేట్ పాఠశాలల కంటే దీటుగా సర్కారు పాఠశాలలను నాడు నేడు ద్వారా అభివృద్ధి చేస్తున్నారన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్యారంగంలో అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జిల్లా ఎంపీపీ చాంబర్ అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఉభయ గోదావరి జిల్లా సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, తోట నాగు, సర్పంచ్ రాట్నాల రామకృష్ణ స్వామి, నూకల కృష్ణాజి, బేతాళ సంతోషన్, సందీప్, అంగర గణపతి, రాజు, రామారావు, మేకా వాసు, సతీష్, రాట్నాల నాగేశ్వరరావు, మండ సంపదరావు, మాండ్రుమోకు ఏసురత్నం, సంధి ఆరోన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ మేలు చేసేలా 'జగనన్న సురక్ష'

కలెక్టర్ ప్రశాంతి



జక్కరంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

కాళ్ల: అర్హులకు పథకాల లబ్ధిని చేకూర్చడమే లక్ష్యంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కలిసికట్టుగా విజయవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. సోమవారం మండలంలోని జక్కరం గ్రామంలో జగనన్న సురక్ష ఇంటింటి సర్వేను ఆమె పరిశీలించారు. సర్వే తీరుతెన్నులపై అడిగి తెలుసుకున్నారు. స్వయంగా కొన్ని ఇళ్లను సందర్శించి సర్వేపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత ఉండి పథకం అందని లబ్ధిదారులు ఒక్కరు కూడా ఉండకూడదనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. నిబంధనల మేరకు ప్రజల సమస్యలకు కచ్చితంగా పరిష్కారం చూపాలన్నారు. అధికారులు సర్వే తీరును పర్యవేక్షించాలని ఆదేశించారు. వలంటీర్లు ఏ రోజుకు ఆరోజు డేటా ఇచ్చేలా చూడాలన్నారు. మండల ప్రత్యేక అధికారి కె.కిషోర్‌కుమార్, తహసీల్దారు టీఏ కృష్ణారావు, ఎంపీడీఓ జి.స్వాతి, సర్పంచ్ కూచంపూడి పద్మావతి ఆమె వెంట ఉన్నారు.

భీమవరం మెంటేవారి తోటలో..

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం మెంటేవారితోటలో జగనన్న సురక్ష సర్వేను కలెక్టర్ ప్రశాంతి పర్యవేక్షించారు. సర్వే ఏ విధంగా చేస్తున్నారు, ఇప్పటివరకు ఎన్ని కుటుంబాలకు సర్వే పూర్తి చేశారు, పథకాలపై వినతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కొన్ని ఇళ్లను సందర్శించి సర్వేపై ఆరా తీశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నూరుశాతం పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తామన్నారు. మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ టీకే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంతృప్తికర సేవలే ప్రభుత్వ లక్ష్యం



ద్వారకాతిరుమలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ద్వారకాతిరుమల: ప్రతీ కుటుంబానికి సంతృప్తికర సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండల కేంద్రమైన ద్వారకాతిరుమలలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు తదితరులతో కలసి ఆయన స్థానిక ఆర్చిగేటు సెంటర్‌లోని పలు ఇళ్లకు వెళ్లి, సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజలకు జగనన్న సురక్ష కరపత్రాలను అందించారు. వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు ప్రతి ఇంటికి వచ్చి, సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు రక్షణనిచ్చే కార్యక్రమం జగనన్న సురక్ష అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో జగనన్న ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే తలారి వలంటీర్లకు జగనన్న సురక్ష కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంటం స్వర్ణలత, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉక్కుర్తి వెంకట్రావు, నాయకులు బొండాడ వెంకన్నబాబు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర శివాజీ, చిలుకూరి సుబ్రహ్మణ్యం, చెలికాని బుల్లియ్య, పెద్దిన దిలీప్, పసుపులేటి ఏసుబాబు, మానుకొండ ప్రసాద్, గోపా నాగేశ్వరరావు, భోగరాజు చిన్ని, గుర్రాల లక్ష్మణ్, మానుకొండ సుబ్బారావు, పోలిన నారాయణరావు, నల్లంటి రామారావు, పెండ్యాల విజయ్, నల్లూరి బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి కోసం తప్పుడు ధ్రువీకరణ పత్రాలు

అధికారులను ఆశ్రయించిన బాధిత మహిళ



2007లో రంగారావు, అమ్మాజీలకు జరిగిన రెండో వివాహం (ఫైల్)

తణుకు: మృతి చెందిన సోదరుడి ఆస్తిని కాజేయాలనే ఉద్దేశంతో తన అన్నకు పెళ్లి కాలేదని ఒకచోట, పెళ్లయింది కానీ భార్య చనిపోయిందని మరోచోట పత్రాలు సృష్టించి అధికారులను నమ్మించేందుకు ప్రయత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. తణుకు పట్టణానికి చెందిన తాతిన వెంకటకృష్ణ రంగారావు అమ్మాజీని 2007లో రెండో వివాహం చేసుకోగా రంగారావు 2019లో మృతి చెందారు. భర్త ద్వారా ఆమెకు సంక్రమించిన ఆస్తులు తణుకు పట్టణంతో పాటు నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం, ఆవపాగు గ్రామాల్లో ఉన్నాయి. వీరికి పిల్లలు లేకపోవడంతో అమ్మాజీ ఆడపడుచు విశాఖ పట్టణానికి చెందిన లకంసాని కృష్ణవేణి, ఆమె అల్లుడు అనుపిండి శ్రీనివాసరావులు ఈ ఆస్తులపై కన్నేశారు. రంగారావుకు చెందిన ఆస్తులకు తామే వారసులమని ప్రకటించుకుని కొందరు పెద్దల పలుకుబడితో రెవెన్యూ రికార్డుల్లో లకంసాని కృష్ణవేణి పేరున మొత్తం ఆస్తులను మ్యూటేషన్ చేయించుకున్నారు. 2020లో కోవిడ్ సమయంలో అమ్మాజీ మృతి చెందినట్లుగా నల్లజర్ల రెవెన్యూ అధికారులతో స్టేట్‌మెంట్ రికార్డు చేయించారు. ఈ వ్యవహారం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో నల్లజర్ల మండలంలో విచారణకు ఆదేశించారు. తణుకు పట్టణంలోని ఆస్తులకు సంబంధించి కృష్ణవేణి, అల్లుడు శ్రీనివాస్‌లు తణుకు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. వెంకటకృష్ణరంగారావుకు అమ్మాజీ భార్య కాదని కుటుంబ ధ్రువీకరణ పత్రం రద్దు చేయాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఇటీవల ఇరు కుటుంబ సభ్యులను పిలిపించిన తణుకు తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్ వారి నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అమ్మాజీ, రంగారావుల పెళ్లి ఫొటోలతోపాటు కుటుంబ ధ్రువీకరణ పత్రాలను సైతం అధికారులకు సమర్పించారు. కృష్ణవేణి, ఆమె అల్లుడు శ్రీనివాసరావు నుంచి తనకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ అమ్మాజీ హోంమంత్రి తానేటి వనిత, ఎస్పీ, కలెక్టర్‌లకు ఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారంపై తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్ మాట్లాడుతూ ఇరు కుటుంబ సభ్యుల నుంచి వాంగ్మూలం సేకరించి ఉన్నతాధికారులకు సమర్పించినట్లు చెప్పారు.

ఓటడిగే దమ్ము మాకుంది.. నీకుందా?

పవన్‌ను ప్రశ్నించిన ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలన చూసి ఓటు వేయమని ప్రజలను అడిగే దమ్ము వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలకు ఉందని, ఐదేళ్ల చంద్రబాబు పరిపాలన చూసి ఓటెయ్యండంటూ ప్రజలను అడిగే దమ్ము పవన్‌కళ్యాణ్‌కు ఉందా అని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రశ్నించారు. తాడేపల్లిగూడెంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అవ్వాలంటే ప్రజలు ఇవ్వాలి, అంతేగానీ నేను తీసుకుంటాను అంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. అసలు పవన్‌కళ్యాణ్‌కు ఉన్న అవగాహన, అతని మైండ్‌సెట్ ఏమిటో తెలియడం లేదన్నారు. ×రాజకీయ అధికారం కోసం పార్టీ పెట్టలేదు.. పరివర్తన కోసం పెట్టానంటాడు.. 2014లో నీ మాటగా చంద్రబాబుకు ఓటు వేయమన్నావ్.. రాష్ట్రాన్ని దుర్మార్గంగా దోచుకున్నప్పుడు చంద్రబాబును ఎందుకు ప్రశ్నించలేదు..? అంటూ మంత్రి నిలదీశారు. ఎవరూ ఊహించని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నిస్తాననడం పవన్‌కళ్యాణ్ అవివేకానికి తార్కాణమన్నారు. ప్రజలకు సంక్షేమాన్ని అందించడం తప్పని పవన్‌కళ్యాణ్ అంటున్నాడా అని ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్‌కు దమ్ముంటే.. ఐదేళ్ల చంద్రబాబు పరిపాలన చూసి ఓటెయ్యండంటూ ప్రజలను అడగాలని సవాల్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పరిపాలన బాగుందని ప్రజలే స్వయంగా చెబుతున్నారని, అందుకే ఓటు అడిగే దమ్ము తమకుందని మంత్రి కొట్టు వెల్లడించారు. పవన్‌కళ్యాణ్ కులాల మధ్య చిచ్చు పెడుతున్నాడని మండిపడ్డారు. ఇటీవల జనసేన పార్టీకి చెందిన యువకులు తణుకు వెళ్లి మద్యం సేవించి తిరిగి వస్తున్న సమయంలో ఒకరు మరొక యువకుడిని హత్యచేసిన సంగతి ప్రజలకు తెలుసునన్నారు. దీనికి పవన్ సమాధానం చెబుతాడా.. లేక ప్రజలకు క్షమాపణ చెబుతాడా అని ప్రశ్నించారు. డబ్బు మీద వ్యామోహంతో జనసేన సైనికులను తాకట్టు పెట్టేస్తున్నాడని మంత్రి కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు.

ప్రజల మద్దతు వైఎస్సార్‌సీపీకే..

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: ప్రజాబలం, మద్దతు తమకే ఉన్నాయని, కొందరు స్వార్థంతో విమర్శలు చేసినా పట్టించుకోవలసిన అవసరం లేదని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం ముదునూరి నివాసంలో మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీల త్రిసభ్య కమిటీలు, మార్కెట్‌యార్డు కమిటీల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రగతి, సంక్షేమం, గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీ తారతమ్యాలను చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామన్నారు. నరసాపురం నియోజకవర్గంలో 12 వేల ఇళ్ల స్థలాలు ఇచ్చామని, 77 కోట్లతో నియోజకవర్గంలోని రహదారులను సుందరంగా నిర్మిస్తున్నామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో అవినీతికి తావులేని ఒక వినూత్నమైన పాలనను అందిస్తున్నామన్నారు. సీఎం జగన్‌ను ఢీకొట్టడానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకమవుతున్నాయని, పార్టీని బలోపేతం చేయడంలో పార్టీ శ్రేణుల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వం నేరుగా లబ్దదారుల బ్యాంకు ఖాతాల్లో పథకాల లబ్దిని జమచేస్తూ పేద ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదం చేస్తుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలను పోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో నరసాపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ, మార్కెట్‌యార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రుణాల స్వాహాపై సీరియస్

అమలాపురం రూరల్: పేరూరులో డ్వాక్రా సంఘాల సభ్యులు చెల్లించిన రుణ వాయిదాల సొమ్మును విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వీఓఏ) నెల్లి కనకదుర్గ స్వాహా చేసిన ఘటనపై కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ అధికారులను ఆదేశించారు. బాధ్యురాలైన వీఓఏపై కేసులు నమోదు చేయాలని ఎస్పీకి సూచించారు. పేరూరులో 38 డ్వాక్రా సంఘాలకు సంబంధించిన స్త్రీనిధి, బ్యాంక్ రుణాలు పొందిన సభ్యులు చెల్లించిన వాయిదాల సొమ్మును వీఓఏ కనకదుర్గ స్వాహా చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో బాధితులు సోమవారం స్పందనలో కలెక్టర్ శుక్లాకు వినతిపత్రం అందించి, తమకు న్యాయం చేయాలని మొర పెట్టుకున్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఈ అవినీతిపై డీఆర్‌డీఏ పీడీ శివశంకర ప్రసాద్‌ను ఆరా తీశారు. బీఓఏగా పని చేస్తున్న కనకదుర్గ కొంకాపల్లిలో యూనియన్ బ్యాంకు వినియోగదారుల సేవ కేంద్రం (సీఏస్పీ) బీసీ పాయింట్‌ను నిర్వహించేదని, ఏడాది కిందట ఆ పాయింట్ మూసివేసినప్పటికీ సభ్యులతో బ్యాంకు రుణ వాయిదాలు కట్టించుకున్నట్లు నకిలీ రశీదులు ఇచ్చి మోసం చేసిందని కలెక్టర్‌కు పీడీ వివరించారు. ఈ అవినీతిలో బ్యాంక్ అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో ఈ వ్యహారంపై పూర్తి విచారణ చేపట్టి, సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బాధితులు ఎస్పీ శ్రీధర్‌కు కూడా పోలీసు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో డ్వాక్రా సంఘాల సభ్యులను మోసం చేసి, వాయిదాల సొమ్ము కాజేసిన వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు పోలీసులు సన్నద్ధమవుతున్నారు.

బ్యాంకులో విచారణ

కలెక్టర్ ఆదేశాల నేపథ్యంలో డీఆర్‌డీఏ అధికారి జిలాని, డీపీఎంలు అన్నపూర్ణ, విజయ్ కుమార్, ఏపీఎం రమణి, పలువురు అధికారులు రుణాలు ఇచ్చిన కొంకాపల్లి యూనియన్ బ్యాంక్ బ్రాంచికి వెళ్లారు. రుణాల జాబితాతో పేరూరు చేరుకున్నారు. స్త్రీనిధి బ్యాంకు ద్వారా డ్వాక్రా గ్రూపు సభ్యులు ఎన్ని లక్షల రూపాయల రుణాలు తీసుకున్నారు, ఎన్ని వాయిదాలు చెల్లించారు, బ్యాంక్ లింకేజీ ద్వారా ఎన్ని లక్షల రూపాయల రుణాలు పొందారు, ఎన్ని వాయిదాలు కట్టారు అనే విషయాలపై తనిఖీలు చేపట్టారు. విచారణ జరుగుతోందని, లెక్కలు తేలాల్సి ఉందని అధికారులు తెలిపారు. వీఓఏ కనకదుర్గ ఎంత స్వాహా చేసింది, ఆమె వెనుక ఇంకా ఎవరెవరున్నారనే అంశాలపై ఆరా తీస్తున్నారు. గతంలో ఆత్రేయపురంలో ఇదే తరహా సంఘటన జరిగినప్పుడు అక్కడి సీసీని విధుల నుంచి తప్పించామని డీఆర్‌డీఏ పీడీ చెప్పారు.

సాక్షి
పశ్చిమగోదావరి
మంగళవారం । 27 । జూన్ । 2023



ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ
సార్వాలో వరినాట్లు వేసే రైతులు వెదజల్లు పద్ధతి పాటించడం. డ్రమ్ము సీడర్ ద్వారా సాగుచేస్తే కూలీల ఖర్చు తగ్గుతుందని అధికారులు సూచించారు. 8లో



కల్తీ పాల గుట్టురట్టు
లింగపాలెం మండలం మల్లేశ్వరంలో కల్తీ పాలు తయారు చేసి విక్రయిస్తున్నారనే సమాచారంతో పోలీసులు నిఘా పెట్టి ఒక వ్యక్తిని అరెస్టు చేశారు 8లో



నిందితుడి అరెస్టు
జంగారెడ్డిగూడెంలోని రక్త పరీక్ష కేంద్రంలో చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రూ.4.99 లక్షల చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 8లో

న్యూస్‌రీల్

'పశ్చిమ' కలెక్టర్‌ను కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్



కలెక్టర్‌కి పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

సాక్షి, భీమవరం : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ సోమవారం భీమవరం కలెక్టరేట్‌లో కలెక్టర్ పి.ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, జగనన్న సురక్ష కార్యక్రమంపై కలెక్టర్‌తో చర్చించారు. ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, పోడూరు జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు ఉన్నారు.

కార్గో సేవలు విస్తరిస్తాం



మాట్లాడుతున్న ఆర్టీసీ అధికారులు

తణుకు అర్బన్: ఆర్టీసీ కాంప్లెక్స్‌ల్లో నిర్వహిస్తున్న కార్గో సేవలను మరింత విస్తరించే దిశగా సంస్థ కృషి చేస్తుందని ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ జి.లక్ష్మీప్రసన్న సుబ్బారావు అన్నారు. తణుకు ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 84 ప్రాంతాల్లో కార్గో డోర్ డెలివరీ సౌకర్యం అందుబాటులో ఉందని, రానున్న రోజుల్లో కార్గో ఆదాయం పెంచే దిశగా డోర్ పికప్‌తోపాటు గ్రామీణ ప్రాంతాల్లో బస్సు కండక్టర్‌తో కార్గో పికప్ ఉండేలా కార్యాచరణ చేస్తున్నామన్నారు. తణుకు బస్టాండ్‌లో ఉన్న కార్గో పాయింట్‌తో పాటు రెండు అదనపు కార్యాలయాలు అందుబాటులో ఉన్నాయని, తణుకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆసక్తి ఉన్న వారికి కార్గో పాయింట్లను కేటాయిస్తామని చెప్పారు. డిపో మేనేజర్ పీఎస్‌వీఎం సత్యనారాయణమూర్తి, ఆఫీస్ సూపరింటెండెంట్ వీవీ రమణమూర్తి, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ లాల్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్ ఉత్తర్వులపై హర్షం

ఏలూరు(మెట్రో): ఉద్యోగుల సమస్యలపై ప్రతి నెలా 3వ శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ అధికార సంఘం రాష్ట్ర అధ్యక్షుడే భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. గ్రీవెన్స్‌ను అన్నిస్థాయిల అధికారులకు వర్తించేలాగా జీఓ 1233 ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రీవెన్స్ డేతో ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతారని పేర్కొన్నారు.

గూడెంలో అత్యధిక వర్షపాతం

సాక్షి, భీమవరం: పశ్చిమగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం వర్షం కురిసింది. తాడేపల్లిగూడెంలో అత్యధికంగా 32.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకాగా తణుకులో 25.6, పెంటపాడులో 18, గణపవరంలో 26.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మరికొన్ని చోట్ల చెదురుమదురు వర్షం పడింది.

వర్షాలు కురవాలి.. సిరులు పండాలి

కడెమ్మవారికి విశేష పూజలు



పోలవరం రూరల్: సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని కోరుతూ పోలవరం గ్రామ దేవత కడెమ్మ వారికి రైతులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తొలకరి ప్రారంభం కాగానే అమ్మవారిని ఆలయం నుంచి గ్రామ నడిబొడ్డుకు తీసుకువచ్చి పూరిగుడి ఏర్పాటు చేసి 12 రోజులపాటు పూజలు చేస్తారు. అమ్మవారిని అత్తింటి నుంచి పుట్టింటికి తీసుకువచ్చినట్టుగా భావించి గ్రామస్తులు, రైతులు పూజాదికాలు నిర్వహిస్తారు. గ్రామంలో మూడు రోజులపాటు గరగలతో ఇంటింటికీ వెళ్లి అమ్మవారిని ఊరేగించడం సంప్రదాయం. ఆ సమయంలో అమ్మవారికి భక్తులు పసుపు, కుంకుమ, చీర, గాజులు కానుకలుగా సమర్పించారు. అమ్మవారిని గ్రామంలోకి తీసుకురాగానే వర్షాలు ప్రారంభం కావడంతో రైతులు దుక్కులు చేసి, నారుమడులు పోయడం వంటి పనులు ప్రారంభిస్తారు. ఆఖరి రోజు అమ్మవారికి కుంభం పోసి సంప్రదాయబద్ధంగా నైవేద్యం సమర్పిస్తామని, అనంతరం అమ్మవారిని ఊరేగింపుగా ఆలయానికి తరలిస్తామని మహిళా పూజారి సూరవరపు సీత తెలిపారు. ఈ ఏడాది ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజాదికాలు మొదలయ్యాయి.

ఇంటింటా స్వచ్ఛ జలం

సురక్షిత తాగునీరు లక్ష్యం
- జిల్లాలో 4.02 లక్షల కుళాయిల ఏర్పాటు
- యుద్ధప్రాతిపదికన జలజీవన్ మిషన్ పనులు
- వచ్చే ఏడాది నాటికి 4.79 ఇళ్లకు కుళాయిలు

సాక్షి ప్రతినిధి,ఏలూరు: గ్రామాల్లో శివారు ప్రాంతాలతో సహా ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించడమే జలజీవన్ మిషన్ ప్రధాన ఉద్దేశం. నీటి కుళాయి లేని ఇల్లు లేకుండా చేయడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున కార్యాచరణ రూపొందించింది. దీనిలో భాగంగా యుద్ధప్రాతిపదికన ఇంటింటికీ మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో 4.79 లక్షల నివాసాలుండగా ఇప్పటివరకు 4.02 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఏర్పాటుచేశారు. తొలి విడతలో జిల్లాలో 560 పనులను రూ.119.36 కోట్లతో పూర్తి చేశారు. ప్రతి మనిషికి రోజుకు 55 లీటర్ల సురక్షిత తాగునీరు ఇవ్వడమే లక్ష్యంగా ప్రాజెక్టు పనులు చురుగ్గా సాగుతున్నాయి.

మొత్తంగా రూ.597 కోట్లతో..
జిల్లాలోని మెట్ట, మాగాణి ప్రాంతాల్లో జలజీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటి పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నారు. చెరువులు, రిజర్వాయర్లు, ఇతర నీటి వనరులను వినియోగించుకుని కుళాయిలకు కనెక్షన్లు ఇస్తున్నారు. ఏలూరు జిల్లాలో తొలి విడతలో 1,023 పనులు నిర్వహించాల్సి ఉండగా రూ.119.36 కోట్ల వ్యయంతో 560 పనులు పూర్తిచేశారు. 386 పనులు పురోగతిలో ఉండగా మరో 72 పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయిని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జలజీవన్ మిషన్ పనులు ప్రత్యేకంగా అధికార యంత్రాంగం సమీక్షించి పురోగతి తీసుకువస్తుంది. జిల్లాలో మొత్తం 4,79,889 నివాసాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి 31 నాటికి 3,98,405 ఇళ్లకు మంచినీటి కుళాయిలు అందించారు. అంటే 83 శాతం కుళాయి కనెక్షన్లు ఏర్పాటుచేశారు. మిగిలిన 81,484 కనెక్షన్లలో ఈనెల వరకు 4 వేలు ఏర్పాటు చేసి ఈ ఏడాది చివరి నాటికి 48,472 కనెక్షన్లు పూర్తి చేసేలా అధికారులు టార్గెట్ నిర్ణయించారు. మొత్తంగా జలజీవన్ మిషన్‌లో భాగంగా 2,526 పనులను రూ.597.14 కోట్ల ఖర్చుతో చేపట్టారు. మొదటి విడతలో 1,023 పనులను పూర్తి చేసి రెండో విడతలో మిగిలిన పనులను చేపట్టనున్నారు. 2024 మార్చి 31 నాటికి జిల్లాలో నూరు శాతం ఇళ్లకు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయడమే మిషన్ లక్ష్యం. దీని కోసం కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించేలా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పటిష్ట కార్యాచరణ రూపొందించడంతో పాటు ప్రతి 15 రోజులకోసారి పనుల పురోగతిపై డివిజన్ల వారీగా సమీక్షించి ప్రతినెలా జిల్లాస్థాయిలో సమావేశం నిర్వహిస్తున్నారు.



కలిదిండి మండలం కొండూరులో తాగునీటి కుళాయిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ (ఫైల్)



కైకలూరు మండలం కొట్టాడలో జలజీవన్ మిషన్ పైపులైను వేస్తున్న దృశ్యం

ఏలూరు జిల్లాలో జలజీవన్ మిషన్

కుళాయి కనెక్షన్ల లక్ష్యం	4,79,889
ఇప్పటివరకు పూర్తయినవి	4,02,405
తొలివిడతలో పూర్తయిన పనులు	560
పురోగతిలో ఉన్న పనులు	386
ప్రారంభించాల్సిన పనులు	72
వెచ్చించిన మొత్తం	రూ.119.36 కోట్లు

వేగంగా పనులు



జిల్లాలో ఇప్పటివరకు 85 శాతం మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేశాం. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 4.79 లక్షల నివాసాలకు కుళాయి కనెక్షన్లు అందిస్తాం. అందుబాటులో ఉన్న జలవనరులను వినియోగించుకుని మెట్ట, మాగాణి, ఇతర ప్రాంతాలల్లో కూడా కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయిస్తున్నాం. ప్రతి మనిషికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది.

– ఎస్‌వీవీ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ

ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి



స్పందనలో సమస్యలు తెలుసుకుంటున్న పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ రవిప్రకాష్

సాక్షి, భీమవరం: స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ యు.రవిప్రకాష్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో పలువురు నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు.

ఫిర్యాదుల్లో కొన్ని..
- తనపై వారం క్రితం కొందరు దాడి చేసి కొట్టారని దీనిపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయగా వాపసు తీసుకోవాలని దాడి చేసిన వారు బెదిరిస్తున్నారని భీమవరం టూటౌన్‌కు చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు.
- తన భర్త చనిపోయాడని, ఆయన బతికుండగా తీసుకున్న అప్పు చెల్లించాలని కొందరు దౌర్జన్యం చేస్తున్నారని ఆకివీడుకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు.
- ఓ బిల్డర్ 2016లో తనకు రూ.34 లక్షలకు అపార్ట్‌మెంట్ ఇస్తానని చెప్పి అగ్రిమెంట్ చేసుకుని ఇప్పటివరకు ఇవ్వలేదని భీమవరం టూటౌన్‌కు చెందిన మహిళ ఫిర్యాదు చేశారు.
- అనంతరం ఎస్పీ పోలీస్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా పోలీసు వెల్ఫేర్ ఆస్పత్రిని సందర్శించి సేవలను పరిశీలించారు.

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

డీఆర్వో కృష్ణవేణి



స్పందనలో అర్జీదారులతో మాట్లాడుతున్న డీఆర్వో కృష్ణవేణి

భీమవరం (ప్రకాశం చౌక్): స్పందనలో వచ్చిన అర్జీలకు చక్కని పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) కె.కృష్ణవేణి అన్నారు. సోమవారం భీమవరం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు రీఓపెన్ కాకుండా కచ్చితమైన, త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దన్నారు. మండలస్థాయిలో సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా 189 అర్జీలు రాగా వాటిని ఆయా శాఖలకు పంపించామని చెప్పారు. డీపీఓ జీవీకే మల్లికార్జునరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డీఎల్‌పీఓ కేసీహెచ్ అప్పారావు, డీఎస్పీ బి.శ్రీనాథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీల్లో కొన్ని..
- తన కొడుకు ఇంట్లో నుంచి పంపేశాడని, ప్రస్తుతం గుడిలో తలదాచుకుంటున్నానని న్యాయం చేయాలని పోడూరు మండలం పెనుమదానికి చెందిన తోట వెంకట సత్యనారాయణ కోరారు.
- తమ కాలనీలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, తాగునీటి సమస్యపై అధికారులు పట్టించుకోవడం లేదని పాలకొల్లు 10వ వార్డు జీప్లస్ వన్ కాలనీకి చెందిన మహిళలు ఫిర్యాదు చేశారు.
- మొగల్తూరు మండలం శేరేపాలెంలోని తమ పంట భూమి సరిహద్దులో అనుమతి లేకుండా బోదె తవ్వుతున్నారని వీరవాసరం మండలం నవుడూరుకు చెందిన తన్నీడి శ్రీలక్ష్మి డీఆర్వో కృష్ణవేణి దృష్టికి తీసుకువచ్చారు.

న్యాయవాదులకు ప్రోత్సాహం 'లా నేస్తం'

కలెక్టర్ ప్రశాంతి



కలెక్టరేట్‌లో న్యాయవాదులకు లా నేస్తం చెక్కు అందజేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): వైఎస్సార్ లా నేస్తం యువ న్యాయవాదులకు ప్రోత్సాహంగా ఉందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి లా నేస్తం పథకం నిధుల జమ కార్యక్రమాన్ని సీఎం జగన్ బటన్ నొక్కి ప్రారంభించగా.. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రశాంతి, అధికారులు వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే వారికి ఈ పథకం ప్రోత్సాహంగా ఉందన్నారు. జిల్లాలో మూడేళ్లలో పథకం ద్వారా 173 మంది లబ్ధి పొందారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మే వరకు నాలుగు నెలల కాలానికి 68 మందికి నెలకు రూ.5 వేల చొప్పున రూ.13.50 లక్షలను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. అనంతరం లాయర్లకు చెక్కు అందించారు. డీఎల్‌డీఓ కేసీహెచ్ అప్పారావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై..
ఎన్నికల నిర్వహణకు సంబంధించి విధి విధానాలపై సంబంధిత అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. కలెక్టరేట్‌లో ప్రజెంటేషన్ ఆన్ ఎలక్షన్ ప్రాసెస్‌పై అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, పోలింగ్ బూత్‌ల పరిశీలన తదితర అంశాలపై సమీక్షించారు. జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి, సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ, డీఆర్వో కె.కృష్ణవేణి, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వాడకంతో అనర్థాలు
సాక్షి, భీమవరం: మాదక ద్రవ్యాల వాడకంతో యువత నిర్వీర్యమవుతారని, వీటి నిరోధానికి కలిసికట్టుగా పనిచేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. సోమవారం అంతర్జాతీయ మత్తు పదార్థాలు–మాదక ద్రవ్యాల వినియోగం–అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భీమవరంలో ర్యాలీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. మాదక ద్రవ్యాల వాడకంతో అనర్థాలు ఎన్నో ఉన్నాయని, జీవితం అంధకారం అవుతుందన్నారు. డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఎస్పీ యు.రవిప్రకాష్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నివారణకు తరచూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, దాడులు చేస్తూ నిందితులను అదుపులోకి తీసుకుంటున్నామన్నారు. ఆయా చర్యలతో డ్రగ్స్ వినియోగాన్ని నియంత్రించగలిగామన్నారు. జువ్వలపాలెం రోడ్డులోని బార్కస్ హోటల్ నుంచి ర్యాలీ అంబేడ్కర్ సెంటర్ వరకు సాగింది. సెబ్ అడిషనల్ ఎస్పీ ఏటీవీ రవికుమార్, డీఎంహెచ్ఓ డి.మహేశ్వరరావు, డీఎస్పీ బండారు శ్రీనాథ్, సెబ్ ఏఈఎస్ సి.భార్గవ్, సీఐలు వీవీవీఎస్ఎన్ వర్మ, కె.కోటేశ్వర్, వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను, తహసీల్దార్ రవికుమార్ పాల్గొన్నారు.

విష్ణులో అవగాహన సదస్సు
విద్యార్థులు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకోవడంతో పాటు వాటిని ప్రజలకు వివరించాలని సెబ్ ఏఎస్పీ ఏటీవీ రవికుమార్ అన్నారు. భీమవరం విష్ణు దంత కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన డ్రగ్స్ వినియోగ వ్యతిరేక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా ప్రకటించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ నటరాజ్ అధ్యక్షతన సదస్సు జరిగింది.

రూ.10 లక్షల సీఎం సహాయ నిధి అందజేత



బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: కొయ్యేటిపాడులో గతేడాది స్వాతంత్ర్య జెండా కర్ర పాతుతూ విద్యుదాఘాతానికి గురై తమనంపూడి వీర వెంకటరెడ్డి మృతిచెందగా ఆయన కుటుంబానికి సోమవారం మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు రూ.10 లక్షల సీఎం సహాయ నిధి చెక్కు అందజేశారు. గతేడాది ఆగస్టు 14న గ్రామంలోని సొసైటీ వద్ద జెండా కర్ర కడుతుండగా విద్యుత్ తీగలు తగిలి అదే గ్రామానికి చెందిన వెంకటరెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. సామాన్య కుటుంబానికి చెందిన ఆయనకు భార్య, కుమారైతో పాటు తల్లిదండ్రులు ఉన్నారు. మంత్రి శ్రీరంగనాథరాజు కృషి మేరకు రెండు నెలల క్రితం విద్యుత్ శాఖ నుంచి రూ.5 లక్షల పరిహారం అందజేయగా.. ఇప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మరో రూ.10 లక్షల చెక్కు అందించారు. సర్పంచ్ కర్రి మునిరామకృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు తమనంపూడి కోదండరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు దొంగ దుర్గాప్రసాదరావు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడపాటి వీర వెంకట సత్యనారాయణరెడ్డి, గుడిమెట్ల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

● ట్రిపుల్ బొనాంజా

కె.పెంటపాడుకు చెందిన దివ్యాంగురాలు ఉప్పాడ చినతల్లికి ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించారు. వీరిలో ఇద్దరు ఆడపిల్లలు కాగా ఒక మగబిడ్డ ఉన్నారు. గ్రామానికి చెందిన ఉప్పాడ రాములు, చినతల్లి దంపతులిద్దరూ దివ్యాంగులే. సోమవారం ఆమెకు పురిటినొప్పులు రాగా 108 అంబులెన్స్‌లో తాడేపల్లిగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ ఆమెకు శస్త్రచికిత్స చేయగా ముగ్గురు శిశువులకు జన్మనిచ్చారు. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. రాము పెయింటింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.

– పెంటపాడు



కవల ఆడ బిడ్డలు, మగ శిశువు

చించినాడ పట్టా భూములను రీ సర్వే చేయాలి





యలమంచిలి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు, నరసాపురంలో సబ్‌కలెక్టర్ సూర్యతేజకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

యలమంచిలి: చించినాడ పెరుగులంక భూమి విషయంలో నెలకొన్న వివాదాన్ని పరిష్కరించేలా రీ సర్వే చేసి అర్హులకు పంపిణీ చేయాలని చించినాడ సర్పంచ్ దంగేటి రాజమణి, ఉప సర్పంచ్ రుద్రరాజు చిన్న, ఎంపీటీసీ నల్లి సంధ్యారాణి ఆధ్వర్యంలో సుమారు 200 మంది గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ ఏనుగువానిలంక రెవెన్యూ పరిధిలో పెరిగిన గోదావరి లంక భూములకు 1983లో 389, 390 సర్వే నంబర్లు కేటాయించి 228 మంది దళిత, బడుగు బలహీనవర్గాలకు చెందిన పేదలకు కేటాయించారన్నారు. ప్రస్తుతం ఆ భూములన్నీ సీపీఎం పార్టీకి చెందిన 10 మంది బడా రైతుల చేతుల్లో ఉన్నాయని, వారంతా ఆ భూములతో పాటు తర్వాత పెరిగిన సుమారు తొమ్మిది ఎకరాల పెరుగులంక భూమిని ఆక్రమించి ఆక్వా చెరువులు తవ్వారన్నారు. మిగిలిన పెరుగులంక భూమిలో తువ్వ ఇసుకను జగనన్న కాలనీలో పూడికకు తవ్వుతుంటే దళితుల భూమిలో ఇసుక తవ్వుతున్నారని ఆరోపిస్తూ దొంగ దీక్షలు చేస్తున్నారని ఆరోపించారు. 228 మందికి ఇచ్చిన పట్టా భూమిలో ప్రస్తుతం కొందరు మాత్రమే జీవించి ఉన్నారని, తక్షణమే రీ సర్వే చేసి భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. వీటిని అర్హులకు పంపిణీ చేయాలని, అలాగే మరింత పెరిగిన లంక భూమిని కులాలకు అతీతంగా అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు ముదునూరి రంగరాజు, విప్పర్తి సునీల్, విప్పర్తి సాయిబాబు, వడ్డి రారాజు, పంచాయతీ వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

నరసాపురంలో..
నరసాపురం: బినామీల అధీనంలో ఉన్న చించినాడ పెరుగులంక భూములు స్వాధీనం చేసుకున్న అర్హులకు పంపిణీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం చించినాడ సర్పంచ్ దంగేటి రాజమణి ఆధ్వర్యంలో చించినాడ, పెరుగులంక, ఏనుగువానిలంక గ్రామాలకు చెందిన సుమారు 200 మంది నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజకు అందజేశారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలకు 83 శాతం హాజరు

సాక్షి, భీమవరం: జిల్లావ్యాప్తంగా సోమవారం నిర్వహించిన ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్మీడియెట్ పరీక్షలకు 83 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ తెలిపారు. తెలుగు, హిందీ, ఉర్దూ పరీక్షలు నిర్వహించగా 726 మందికి 603 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. నాలుగు కేంద్రాలను తనిఖీ చేయగా ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు.

ఏలూరు జిల్లాలో..
ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ఆధ్వర్యంలో దూర విద్యా విధానంలో నిర్వహిస్తున్న 10వ తరగతి, ఇంటర్మీడియెట్ కోర్సుల సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. జిల్లాలో 10వ తరగతి పరీక్షకు 220 మందికి 175 మంది, ఇంటర్ పరీక్షకు 237 మందికి గాను 215 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను జిల్లాలో మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, హైపవర్ కమిటీ, డీఈసీ కమిటీలు తనిఖీ చేశాయి. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్‌వీ రవిసాగర్ తెలిపారు.

క్లుప్తంగా

సీఎం జగన్‌ను కలిసిన బాలరాజు



సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం : నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 150 రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సి అభివృద్ధి పనులను వివరించానన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను కూడా సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

పెదపాడు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడిన ఘటనలో పోలీసులు కేసు నమోదు చేసారు. పెదపాడు పోలీసులు వివరాలు ప్రకారం మండలంలోని ఏపూరు గ్రామ పరిధిలో పెట్రోల్ బంకు వద్ద రెండు వాహనాలు గత నెల 18న ఢీ కొన్నాయి. ఈ ఘటనలో నూజివీడు మండలంలోని సీతారామపురానికి చెందిన తన్నేటి రామారావుకు గాయాలయ్యాయి. దీంతో అతడ్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ

వెదజల్లే పద్ధతిలో వరిసాగు



డ్రమ్ము సీడర్‌తో వరి విత్తనాలు వేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: వ్యవసాయమే జీవనాధరమైన ఉమ్మడి జిల్లాలో రైతులు ఎక్కువగా వరిసాగుపైనే ఆధారపడుతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు 5.20 లక్షల ఎకరాల్లో వరిసాగు చేస్తుండగా ఎక్కువ మంది రైతులు కూలీలను ఉపయోగించి నాట్లు వేస్తున్నారు. దీంతో సాగు ఖర్చు పెరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి తరుణంలో వరి సాగు మరింత లాభసాటి కావాలంటే. ఖర్చులు తగ్గించుకోవాల్సిందే. వ్యవసాయం లాభసాటి చేయడానికి రైతన్నలు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక యాంత్రీకరణ పద్ధతులను అందుబాటులోకి తీసుకువచ్చి సబ్సిడీపై యంత్రాలు అందిస్తున్నారు. ప్రస్తుత సార్వా సీజన్‌లో వరినాట్లు వేసే రైతులు వెదజల్లే, డ్రమ్ము సీడర్ ద్వారా సాగుచేస్తే కూలీల ఖర్చు తగ్గుతుందని వ్యవసాయశాఖాధికారులు చెబుతున్నారు. కూలీలతో వరినాట్లు వేస్తే ఎకరాకు 30 కిలోల వరకు విత్తనాలు అవసరమైతే వెదజల్లే పద్ధతిలో కేవలం 12 కిలోల విత్తనాలు సరిపోతాయని పంట కూడా కనీసం 10 రోజులు ముందుగా వస్తుందని చెబుతున్నారు.

వెదజల్లే పద్ధతిలో రూ.5 వేల వరకు ఖర్చు ఆదా

వరిసాగులో వెదజల్లే పద్ధతిలో ఎకరాకు రూ.5 వేల వరకూ ఖర్చు తగ్గుతుంది. వెదజల్లే పద్ధతిలో చేతితో విత్తనాలను వెదజల్లడం, డ్రమ్ము సీడర్ విధానం కూడా ఉపయోగించవచ్చు. సాగుచేసే ముందుగా పొలాన్ని 15 రోజుల ముందుగా దమ్ము చేయాలి. విత్తనాలు వెదజల్లే 4 రోజుల ముందుగా మరోసారి దమ్ము చేసి భూమిని సమానంగా చదునుచేసి మట్టి పేరుకున్న తర్వాత 2 మీటర్లకు 20 సెంటీమీటర్లు చొప్పున బోదెలు చేసుకోవాలి. విత్తనాలు వేసిన తరువాత నీరు నిల్వ ఉండకుండా పూర్తిగా తీసివేయాలి. దీనికి కాండం గట్టిగా ఉండి పడిపోని వరి వంగడాలను ఎంచుకోవాలి.

డ్రమ్ సీడర్ విధానం

డ్రమ్ సీడరుతో సాగుచేసే రైతులు నాలుగు ప్లాస్టిక్ డ్రమ్ములు ఉపయోగించాలి. ప్రతి డ్రమ్ముకు 30 సెంటీ మీటర్ల ఎడంగా రంధ్రాలుంటాయి. ఈ డ్రమ్ములో మొలకెత్తిన విత్తనాలను నింపి మూత బిగించాలి. గింజలు రాలడానికి వీలుగా డ్రమ్ములో మూడొంతుల విత్తనాలను మాత్రమే నింపాలి. డ్రమ్‌సీడర్‌ను పొలంలో లాగితే 20 సెంటీమీటర్ల ఎడంగా గింజలు పడతాయి. ప్రతి 18 వరుసలకు అడుగు వెడల్పున కాలి బాటలను ఏర్పాటు చేయాలి. తాడు లాగిన్ తరువాత డ్రమ్ లాగితే వరుసలు బాగా వస్తాయి.ఈ పద్ధతిలో కలుపు నివారణ కూడా సులువుగా చేసుకోవచ్చు. ఈ విధానంలో దిగుబడి కూడా బాగుంటుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

కూలీల ఖర్చు తక్కువ



వరిసాగులో వెదజల్లే పద్ధతి రైతులకు ఎంతో ఉపయోగకరం. విత్తనాలు, కూలీల ఖర్చు తగ్గడమేగాక దిగుబడి కూడా పెరుగుతుంది. తూర్పు గోదావరి జిల్లాలో వెదజల్లే పద్ధతిలో ఎక్కువగా సాగుచేస్తున్నారు. ఈ పద్ధతిలో కలుపు ఎక్కువగా ఉంటుందని రైతులు భావిస్తుంటారు. అయితే కలుపు నివారణకు కెమికల్స్ అందుబాటులో ఉన్నందున ఎలాంటి సంకోచం లేకుండా వెదజల్లే పద్ధతిని అవలంభించి తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు సాధించడానికి రైతులు కృషిచేయాలి.

వి.నారాయణరావు,
మండల వ్యవసాయాధికారి, పాలకోదేరు

ఈదురు గాలులతో భారీ వర్షం



తాడేపల్లిగూడెంలో విద్యుత్ వైర్లపై పడిన చెట్టు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో ఆదివారం రాత్రి ఒక్కసారిగా ఈదురు గాలులుతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలులుకు పలు ప్రాంతాలలో చెట్లు, కొమ్మలు విరిగిపడ్డాయి. కొమ్మలు విద్యుత్ తీగలపై పడటంతో వైర్లు తెగిపడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. కొన్ని ప్రాంతాల్లో వెంటనే విద్యుత్ పునరుద్ధరణ చేయగా.. మరికొన్ని ప్రాంతాల్లో 6 నుంచి 7 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సోమవారం ఉదయం విద్యుత్ సిబ్బంది తీగలపై పడిన చెట్టు కొమ్మలను నరికి వైర్లను సరిచేశారు. విద్యుత్ సరఫరా అంతరాయంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

కోళ్ల వ్యర్థాల వాహనాలు సీజ్

పెదపాడు: హైదరాబాదు నుంచి పెదపాడు మండల పరిధిలోకి కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న 4 వాహనాలను సీచ్ చేసినట్లు పెదపాడు పోలీసులు తెలిపారు. పెదపాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుడిపాడు గ్రామం వైపు ఒకటి, వీరమ్మకుంట వైపునకు 3 వాహనాలతో కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై కృష్ణ తన సిబ్బందితో వాహనాలను అడ్డుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

నూజివీడు: మండలంలోని బోర్వంచకు చెందిన షేక్ సుభాని(35) ఈ నెల 13 నుంచి కనిపించకుండా పోయినట్లు అతని భార్య ఫిర్యాదు చేశారని రూరల్ ఎస్ఐ తెలిపారు. పంచాయతీ ఆఫీసులో పిల్లల పేర్లు నమోదు చేయించి వస్తానని చెప్పి వెళ్లిన అతను తిరిగి రాలేదని, ఫోన్ చేస్తే స్విచాఫ్ వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

● గడపగడపకు సంక్షేమం



ఉండి: ఉండిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ పథకాల బ్రోచర్‌లు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

యువతి అదృశ్యంపై కేసు నమోదు

నూజివీడు: మండలంలోని దిగవల్లికి చెందిన యువతిఈ నెల 25 నుంచి కనిపించడం లేదని ఆమె తల్లి ఫిర్యాదు చేసినట్లు రూరల్ ఎస్ఐ తలారి రామకృష్ణ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, చుట్టుపక్కల ఇళ్లలోను, గ్రామంలోను, బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకి తెలియలేదు. దీంతో యువతి తల్లి రూరల్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం



మద్యం తరలిస్తున్న వ్యక్తులు, మద్యం సీసాలతో ఎస్ఈబీ అధికారులు

పాలకొల్లు సెంట్రల్: మండలంలోని దిగమర్రు జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) స్టేషన్ సీఐ ఎల్.చిరంజీవి తెలిపారు. సోమవారం దిగమర్రు రహదారిపై తనిఖీలు చేస్తుండగా మారుతి ఆల్టోను ఆపి తనిఖీ చేస్తుండగా యానాంకు చెందిన 18 మద్యం సీసాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కారులో ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్లు సీఐ చిరంజీవి తెలిపారు.

కల్తీ పాల గుట్టురట్టు



కల్తీ పాలను తయారు చేస్తున్న జయరాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు

లింగపాలెం: లింగపాలెం మండలం మల్లేశ్వరంలో కల్తీ పాలు తయారు చేసి విక్రయిస్తున్నారనే సమాచారంతో పోలీసులు నిఘా పెట్టి ఒక వ్యక్తి అరెస్టు చేశారు. జయరాజు అనే వ్యక్తి కల్తీ పాలు తయారు చేస్తున్నాడనే సమాచారంతో గత కొన్ని రోజులుగా పోలీసులు నిఘా పెట్టారు. సోమవారం పోలీసులు జయరాజుకు చెందిన పాల కేంద్రంలో, ఆటోలో తనిఖీలు నిర్వహించారు. కల్తీ పాలను స్వాధీనం చేసుకుని జయరాజును అదుపులోకి తీసుకున్నారు. సీఐ మల్లేశ్వరరావు మాట్లాడుతూ మిల్క్ పౌడర్‌లో వంట నూనె కలిపి పేస్టులా తయారు చేస్తారని, తయారు చేసిన పేస్టును పాలలో కలుపుతారన్నారు. ఈ విధంగా చేయడం ద్వారా పాలలో ఫ్యాట్ శాతం పెరగడంతో పాలు చిక్కగా మారుతాయన్నారు. నూనెతో కలిపిన పేస్టు పాలలో కలపడం వల్ల వంద లీటర్ల పాలు 200 లీటర్ల వరకు చేయవచ్చని, నీళ్లు కలిపినప్పటికీ పాలలో వెన్న శాతం తగ్గదన్నారు.కల్తీ పాలు తాగడం వల్ల చిన్నారులు అనారోగ్యాన్ని గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కల్తీ పాలు తయారీ, విక్రయాలు జరగకుండా కట్టుదట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఆలయ ట్రస్ట్ బోర్డు నియామకానికి నోటిఫికేషన్

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు నియామకానికి నోటిఫికేషన్ విడుదలైనట్లు ఆలయ ఈవో మానికల రాంబాబు తెలిపారు. కాకినాడ దేవదాయ, ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిసనర్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల జూలై 7 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు



జంగారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న సీఐ పి.రాజేష్

జంగారెడ్డిగూడెం: పట్టణంలో ఒక ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రంలో చోరీకి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి రూ.4.99 లక్షల చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పి.రాజేష్ తెలిపారు. సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీసీటీవీ పుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించి, రెడ్డిగణపవరానికి చెందిన లక్కోజి దుర్గారావును అరెస్టు చేశామన్నారు. అతను ప్రస్తుతం జంగారెడ్డిగూడెంలో ఉంటున్నాడన్నారు. రక్తపరీక్షా కేంద్రంలో చోరీ చేసిన రూ. 3.50 లక్షలు విలువచేసే మెడికల్ కిట్‌లు, మానిటర్, కీబోర్డు, హోండా మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.4.99 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. సమావేశంలో ఎస్సై ఎం.సాగర్‌బాబు, క్రైం పార్టీ ఏఎస్సై ఎస్‌వీ సంపత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

యువతిని మోసగించిన వ్యక్తి అరెస్టు



నిందితుడు పవన్ ప్రకాష్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

భీమడోలు: ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించిన ఓ యువకుడిని భీమడోలు పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. అతన్ని భీమడోలు కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారు. ఎస్సై చావా సురేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భీమడోలు గ్రామ పంచాయతీ పరిధిలోని పెదలింగంపాడుకు చెందిన ఓ యువతిని దేవరపల్లి మండలం చిన్నాయగూడెంకు చెందిన పవన్ ప్రకాష్ పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. ఆ యువతి తాడేపల్లిగూడెంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో సైన్సు టీచర్‌గా పనిచేస్తోంది. అదే పాఠశాలలో చిన్నాయగూడెంకు చెందిన పవన్ ప్రకాష్ మ్యాథ్స్ టీచర్‌గా పని చేస్తున్నారు. ఆ యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించాడు. యువకుడిని అరెస్ చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నరసాపురం: పట్టణంలోని క్రిస్టియన్ హాస్పటల్(మిస్సమ్మ ఆసుపత్రి) వద్ద సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని కనుగొన్నట్టు పట్టణ ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఆసుపత్రి వద్ద డ్రైన్‌లో శవాన్ని గమనించి స్థానికులు సమాచారం ఇచ్చారు. సుమారు 45 సంవత్సరాల వయస్సు ఉంటుందని, బట్టతల ఉందని ఎస్సై చెప్పారు. మృతిచెంది రెండు, మూడు రోజులై ఉంటుందని భావిస్తున్నామని చెప్పారు. వివరాలు తెలిసిన వారు పట్ట పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో చిరు వ్యాపారి మృతి



విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మెంటే ఏసు

కొయ్యలగూడెం: విద్యుత్ షాక్‌కు గురై ఓ చిరు వ్యాపారి సోమవారం మృతి చెందాడు. దిప్పకాయలపాడు సమీపంలో నేరేడు పండ్లను కోసే ప్రయత్నంలో బోడిగూడెం గ్రామానికి చెందిన మెంటే ఏసు (40) విద్యుత్తు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. నిచ్చెన వేసుకుని పండ్లను కోసే ప్రయత్నంలో నిచ్చెనతో సహా జారి కిందన ఉన్న విద్యుత్తు సర్వీస్ మీటర్ పై పడ్డాడు. ఆ సమయంలో మీటర్‌కి ఉన్న విద్యుత్తు వైర్లు వూడిపోయి ఏసుకు తగలడంతో మృతి చెందినట్లు ఏపీఈపీడీసీఎల్ ఏఈ రామారావు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయిస్తున్న సెబ్ అదనపు ఎస్పీ సూర్యచంద్ర రావు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు మాదక ద్రవాల్య వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల మనిషి నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని, దీనివల్ల విద్యార్థులు చదువులో వెనుకబడిపోతారన్నారు. దేశానికి వెన్నెముక అయిన విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోరాదని హితవు పలికారు. మాదక ద్రవ్యాలు సేవించినా, కలిగి ఉన్నా చట్టప్రకారం నేరమని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ చుట్టు పక్కల ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జీ రాజేశ్వరి మాట్లాడుతూ నేటి సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిపోయిందని, ఇది సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, సంఘ వ్యతిరేక శక్తులు విద్యార్థులనే లక్ష్యంగా చేసుకుని తమ కార్యకలాపాలు సాగిస్తున్నారని హెచ్చరించారు. సెబ్ సూపరింటెండెంట్ వి.అరుణకుమారి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సుమారు 1800 మంది విద్యార్థులతో మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. సెట్‌వెల్ సీఈఓ ఎండీహెచ్ మెహరాజ్, ఆశ్రం వైద్య కళాశాల సైకియాట్రిస్ట్ శ్రీనివాసరావు, రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్స్‌పాల్ బి.శ్రీనివాసరావు, సెబ్ అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంచుకోవాలి



తణుకు ఏకేటీపీ పాఠశాలలో మాట్లాడుతున్న ఫౌండేషన్ సభ్యులు

తణుకు టౌన్: విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు టీ రామకృష్ణ చెప్పారు. సోమవారం తణుకు ఏకేటీపీ పాఠశాలలో 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన స్కిల్ డవలప్‌మెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పెదపాటి గోపాలకృష్ణ ప్రసాద్, కార్యదర్శి యర్రా కాశీవిశ్వనాథం, అక్కింశెట్టి రాంబాబు, కె కాశీ విశ్వనాథం పాల్గొన్నారు.

మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తణుకు అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల మాదిరిగా మునిసిపల్ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఐ.రాజగోపాల్ కోరారు. మునిసిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించాలని, జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా శ్రీసత్యసాయి ధ్యాన మండలి 7వ వార్షికోత్సవం



వార్షికోత్సవం సందర్భంగా ఉచిత యోగా శిక్షణ చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో శ్రీ సత్యసాయి ధ్యాన మండలి వారి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం గుణ్ణం ఫంక్షన్ హాల్‌లో ఉచితంగా నిర్వహిస్తున్న నిత్య యోగ సాధన కేంద్రం 7వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేంద్రం వ్యవస్థాపకుడు బడుగు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ ఏడు సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఉచిత యోగా కేంద్రం ద్వారా ఎన్నో వేల మందికి యోగా నేర్పించి, అంచెలంచెలుగా ఎలా విస్తరించిందో వివరించారు. అనంతరం పాల్గొన్న సభ్యులకు యోగాలో శిక్షణ అందించారు. నైపుణ్యం ప్రదర్శించిన వారికి జ్ఞాపికలు అందజేశారు. గురువు చంద్రశేఖర్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుణ్ణం ప్రసాదరావు, శ్రీనివాస్, సుధాకర్, శేఖర్ రెడ్డి, కృపాకర్, రామాంజనేయ గుప్తా, అమర్నాథ్, అంజలి, ఇందిర పాల్గొన్నారు.

30న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

అత్తిలి : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 30వ తేదీన జరుగుతుందని ఎంపీడీఓ వీవీవీఎస్ రామారావు చెప్పారు. అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10గంటలకు ఎంపీపీ మక్కా సూర్యనారాయణ అధ్యక్షతన జరిగే ఈసమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

గూడెంలో 32.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు



తాడేపల్లిగూడెం మండలం దండగర్ర - ఆరుగొలను రహదారిపై నిలిచిన వర్షపు నీరు

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం పట్టణ, పరిసర గ్రామాల్లో గడిచిన 24 గంటల్లో 32.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ వైకేవీ.అప్పారావు సోమవారం తెలిపారు. పెంటపాడు మండలంలో 18.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. రాగల 24 గంటల్లో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

29న ఏపీటీఎఫ్ జిల్లా సబ్ కమిటీ సమావేశం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీటీఎఫ్ జిల్లా సబ్ కమిటీ సమావేశం ఈ నెల 29వ తేదీన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తణుకు బాలురు జెడ్పీ హై స్కూల్‌లో జరుగుతుందని జిల్లా జనరల్ సెక్రటరీ బీవీ నారాయణ తెలిపారు. సమావేశంలో ఏపీటీఎఫ్ భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీఏ సాల్మన్‌రాజు, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఐ.రాజగోపాల్, జిల్లా గౌరవాధ్యక్షులు పీఎస్‌వీ ప్రసాద్, తదితరులు హాజరవుతారన్నారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామీణులకు చేరువైన వైద్యసేవలు

- సత్ఫలితాలిస్తున్న ఫ్యామిలీ డాక్టర్
- వైద్యసేవలకు ప్రజల మన్ననలు

పెంటపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్యసేవలందించాలన్న దృఢ సంకల్పంతో ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. దీని ద్వారా ప్రతీ గ్రామంలోనూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం వైద్యం అందిస్తున్నారు. ఒక్కో సచివాలయం పరిధిలో నెలలో రెండు పర్యాయాలు ప్రభుత్వ డాక్టర్‌తోపాటు, సిబ్బంది 104 వాహనం ద్వారా వచ్చి వైద్య పరీక్షలతో పాటు, మందులు ఉచితంగా అందిస్తున్నారు. గతంలో పీహెచ్‌సీ లేదా సీహెచ్‌సీకి వెళ్లి వైద్యపరీక్షలు చేయించుకోవడం వారికి భారంగాఉండేది. దానివల్ల రోగులు ప్రభుత్వాసుపత్రులకు వెళ్లేందుకు అంతగా ఆసక్తి చూపేవారు కాదు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తర్వాత ప్రభుత్వ వైద్యసేవలు పొందే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.



ముదునూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఇంటింటికి ఆరోగ్యపరీక్షలు చేస్తున్న ప్రభుత్వ వైద్యురాలు పూజిత

దీర్ఘకాలిక రోగులకు ఇంటి వద్దే వైద్యసేవలు



ఫ్యామిలీ డాక్టర్ ద్వారా మంచానికే పరిమితమైన వృద్ధులు, వికలాంగులు, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకొన్న రోగులను ఇంటివద్దకే వెళ్లి పరీక్షలు చేస్తున్నారు. 14 రకాల వైద్యపరీక్షలతో పాటు, ఉచితంగా మందులు అందజేస్తున్నారు. ఉదయం 104 వాహనం ద్వారా వైద్యసేవలు అందిస్తున్నారు. మధ్యాహ్నం మంచం పట్టిన రోగుల ఇంటివద్దకు వెళ్లి వైద్యం చేస్తున్నారు. వీటితో పాటు, ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీకేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కూడా వైద్య పరీక్షలు చేస్తున్నారు.

– ఎస్వీ రమణ, ముదునూరు ప్రాథమిక వైద్యాధికారి

ప్రతి నెలా వైద్య పరీక్షలు చేస్తున్నారు



ప్రతి నెలలో రెండు సార్లు 104 వాహనం ద్వారా వైద్య పరీక్షలు చేస్తున్నారు. నేను బీపీతో పాటు, ఇతర సమస్యలను డాక్టర్‌కు చెప్పి వారి నుంచి సలహాలు, సూచనలతో పాటు, ఉచితంగా మందులు తీసుకొంటున్నాను. ఫ్యామిలీ డాక్టర్ పథకం ప్రజలకు ఎంతో మేలు చేస్తోంది. దీని ద్వారా ప్రతి ఒక్కరికీ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. – ఎస్. వెంకటేశ్వరరావు, ముదునూరు

ప్రజలకు ఎంతో మేలు



గతంలో ఉచిత వైద్యసేవలు పొందాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితిలేదు. మా ఇంటి సమీపంలోనే వైద్యసేవలు అందిస్తున్నారు. నాకు బీపీ, షుగర్ సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలకు ప్రతినెల డాక్టర్ సలహ మేరకు మందులు తీసుకొంటున్నాను. సీఎంకు కృతజ్ఞతలు – కెవీ సుబ్బారావు, పరిమెళ్ల

మంచి సేవలు అందిస్తున్నారు



ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ఇంటికి వచ్చి ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారు. ఫ్యామిలీ డాక్టర్ ముందుగా మా గ్రామం ఏ సమయంలో వస్తున్నారో మాకు సమాచారం అందిస్తున్నారు. అదే రోజు మేము అక్కడకు వెళ్లి వైద్యసేవలు పొందుతున్నాం. ఫ్యామిలీ డాక్టర్ ద్వారా మెరుగైన సేవలు అందుతున్నాయి. – ఎస్ సమాదానం ముదునూరు

'జగనన్న సురక్ష' విజయవంతం చేయాలి

అత్తిలి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో వీవీవీఎస్ రామారావు చెప్పారు. జూలై 1 నుంచి గ్రామాల్లో మండలస్థాయి బృందాలు పర్యటించి జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ప్రభుత్వ సేవలు పూర్తి సంతృప్తి స్థాయిలో ప్రతీ కుటుంబానికి అందించడమే ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. సాంకేతిక కారణాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిపొందనివారి కుటుంబాలను గుర్తించి, వారికి లబ్ధికూర్చే విధంగా సేవలు అందిస్తారని చెప్పారు. మండలస్థాయి బృందం గ్రామాన్ని సందర్శించడానికి మూడు రోజుల ముందుగానే వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి కుటుంబాన్ని సందర్శించి వారితో మాట్లాడి వారి సమస్యను విని, వారికి కావాల్సిన సర్టిఫికెట్, డాక్యుమెంట్స్, పథకాలకు అర్హత ఉండి పొందని వాటి గురించి తెలుసుకుని నమోదు చేసుకోవాలన్నారు. కుల, ఆదాయ, పుట్టినతేదీ, మరణ ధ్రువపత్రం, వివాహ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్‌అండ్ కరెక్షన్స్, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డులో మొబైల్‌నంబర్ నమోదు, కౌలుకార్డు, రైస్‌కార్డు, ఆరోగ్యశ్రీకార్డులకు సంబంధించి కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు తీసుకుని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఆన్‌లైన్ చేయించాలన్నారు. మండలస్థాయి టీం సందర్శించే నాటికి సర్టిఫికెట్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈఅవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని తాడేపల్లిగూడెం సచివాలయాల 1, 2 కన్వీనర్లు కర్రి భాస్కర్‌రావు, కొలుకులూరి ధర్మరాజులు అన్నారు. సోమవారం ఉదయం 13,14,15 వార్డుల సచివాలయాల సముదాయంలకు సంబంధించి బీఆర్ మార్కెట్‌లో సచివాలయం కన్వీనర్లుకు, వలంటీర్లు, గృహసారథులకు జగనన్న సురక్ష విధి విధానాలపై అవగాహన సమావేశం జరిగింది. వక్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అర్హత ఉన్న ఏ లబ్ధిదారుడు నష్టపోకుండా జల్లెడ పట్టి సంక్షేమాలను ప్రజలకు ఇప్పించాలనే దృఢ సంకల్పంతో సురక్ష కార్యక్రమం తీసుకువచ్చినట్లు తెలిపారు. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ సందర్భంగా సురక్ష కార్యక్రమంపై పూర్తి స్థాయిలో అవగాహన చేశారు. ఎంఎల్ఓ మారిశెట్టి రమణ, వార్డుల ఇంచార్జ్‌లు తెన్నేటి జగ్జీవన్, నీరుకొండ పండు, మిద్దే ఆదినారాయణ, మార్నీడి వెంకన్న, దూద్ భాష, బద్దీ జ్యోతి తదితరులు మాట్లాడారు. వలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు తదితరులు

విద్యుత్‌శాఖలో భద్రతపై అవగాహన

తణుకు: క్షేత్రస్థాయిలో పని చేసే విద్యుత్ శాఖలోని సిబ్బంది భద్రతా ప్రమాణాలు పాటించడం ద్వారానే విద్యుత్ ప్రమాదాలు నివారించవచ్చని తణుకు సబ్‌డివిజన్ ఏడీఈ సీహెచ్ రామకృష్ణ అన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం తణుకు సబ్ డివిజన్ కార్యాలయం వద్ద నిర్వహించిన అవగాహన సదస్సులో సిబ్బంది, వినియోగదారులకు అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో సిబ్బంది బాధ్యాతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. లైన్ క్లియర్ తీసుకునే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సాధిక్, జాన్సన్, రవిప్రసాద్, జూనియర్ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



తణుకులో అవగాహన కల్పిస్తున్న ఏడీఈ రామకృష్ణ

ప్రారంభమైన విద్యుత్ భద్రతా వారోత్సవాలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీ ఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం డివిజన్ పరిధిలో ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమవారం విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు జరిగింది. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వినియోగదారులు తడి చేతులు, తడి బట్టలతో విద్యుత్ పరికరాలను, స్విచ్లును పట్టుకోరాదని, విద్యుత్ పట్ల పాటించాల్సిన భద్రతా నియమాలు వెల్లడించారు. ఈ సందర్భంగా భద్రతా వారోత్సవాల ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏడీఈ ఆకుల సతీష్, ఏఈలు పద్దరాజు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చక్రవర్తి సాహు మహరాజ్ జయంతి

తణుకు అర్బన్: దేశ నాయకులు అందించిన సౌకర్యాలను సద్వినియోగపరచుకుని విద్యార్థులు మంచి విద్యాభ్యాసనను అందిపుచ్చుకోవాలని తణుకు రూరల్ సీఐ సీహెచ్ ఆంజనేయులు అన్నారు. తణుకు ఆలిండియా పూలే అంబేడ్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిజర్వేషన్స్ పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 146వ జయంతిని మునిసిపల్ నెంబరు 3 స్కూల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్, న్యాయవాది పొట్ల సురేష్, నత్తా కృష్ణవేణి, సామంతుల అప్పారావు, గోపిశెట్టి దుర్గాప్రసాద్, దేవరకొండ అవినాష్, నత్తా భాను వరప్రసాద్, చోడే గోపి, పాఠశాల హెచ్ఎం రాజ్‌కుమార్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



తణుకులో చక్రవర్తి సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీఐ ఆంజనేయులు

పేదల జీవితాల్లో 'నవరత్నాల' వెలుగులు

- ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- 21,26వ వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం

తాడేపల్లిగూడెం అర్బన్: పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చి, వారి ఆర్థిక ప్రగతిని మెరుగుపర్చడంలో ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు ఎంతగానో తోడ్పడుతున్నాయని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక 21,26వవార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల హత్యకు గురైన జనసైనికుడి మృతికి పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని తెలిపారు. సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాన్నారని మండిపడ్డారు. నాడు–నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసి పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి సీఎం జగన్, మాకు మీరే ఎమ్మెల్యే అని మంత్రి కొట్టు సత్యనారాయణకు మహిళలు ఆశీస్సులు అందజేశారు. దీనికి ఉపముఖ్యమంత్రి కొట్టు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, ఎంఈఓ డి మురళీకృష్ణ, ఎసి గోపాలకృష్ణ, నాయకులు గుండుబోగుల నాగు, కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, రాజా త్రినాథ్, వెలనాటి సత్తిబాబు దాసి బాబు, వట్టి బుజ్జి, మిద్దే ఆదినారాయణ, హరిదాసుల రవీంద్రకుమార్, బోళెం రామలక్ష్మి, బోణం విజయనిర్మల, పట్నాల గణపతి, చామన సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



21వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం అగ్నిమాపక అధికారి గణేశ్న వెంకట రామారావు ఆధ్వర్యంలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు ప్రతిపాడు 3ఎఫ్ ఇండస్ట్రీలో బేసిక్ ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ అంశంపై శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల పరిశ్రమలు, ఆసుపత్రులు, కళాశాలలు, పాఠశాల సిబ్బందికి అవగాహన కల్పించారు. జిల్లా అగ్నిమాపక అధికారి బి.శ్రీనివాస్, త్రిబుల్ ఎఫ్ ఇండస్ట్రీ మేనేజర్ జే.జనార్దన్‌లు పాల్గొని శిక్షణా తరగతులు ప్రాముఖ్యతను అభ్యర్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, త్రిబుల్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనశుద్ధిపై అవగాహన పెంచుకోవాలి

పెంటపాడు: ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి పెంచుకోవాలని మీనవిల్లూరు గ్రామ సర్పంచ్ చింతపల్లి లక్ష్మి పేర్కొన్నారు. పెంటపాడు యూనిట్ పరిధిలో మీనవిల్లూరు గ్రామంలో రైతులకు సోమవారం ప్రకృతి వ్యవసాయంపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భీజామృతంతో విత్తనశుద్ధి చేసే విధానాన్ని రైతులకు తెలిపారు. పెంటపాడు మండల ఇన్‌చార్జి గుమ్మళ్ల వీరరాజు, వీఏఏ ఉండ్రాజవరపు శ్యాం లు మాట్లాడుతూ పశువుల పేడ, సున్నం, పశువుల మూత్రంతో, నీటితో భీజామృతం తయారు విదానాన్ని తెలిపారు. సార్వా పంటకు ప్రధానంగా చీడపీడలు నివారించే శక్తి కేవలం భీజామృతానికే ఉందన్నారు. ప్రధానంగా విత్తనశుద్ధి చేసుకొంటే పంటను అధికశాతం చీడపీడలనుండి రక్షించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మళ్ల వీరరాజు, వీఏఏ ఉండ్రాజవరపు శ్యాంలు, పార్టీ బీసీ సంఘ నాయకులు చింతపల్లి శ్రీనివాస్, రైతులు జోగి గోపాలం, గుబ్బల సత్యనారాయణ, జోగి కొండలరావు, ర్యాలీ సత్యనారాయణ, ఉండవల్లి శివయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.



విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు

గ్రామాల్లో విస్తృతంగా జగనన్న సురక్ష సర్వే

తణుకు టౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో బాగంగా మండలంలోని కొమరవరం, కోనాల గ్రామాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు లబ్ధిదారులకు అవసరమైన సేవలను గుర్తించి నమోదు చేసే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. సోమవారం మండలంలోని కోనాల, ముద్దాపురం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించిన సేవలకు అర్హులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం



వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు



పోలీస్ ఐలాండ్ సెంటర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం: మత్తుకు, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు, రెండవ అదనపు సెషన్స్ జడ్జి ఇ.అన్నమణిలు పిలుపునిచ్చారు. ఇంటర్నేషనల్ డ్రగ్‌డేను పురస్కరించుకొని సోమవారం వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోరాదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గూడెం ఎస్ఈబీ సీఐ బి.సత్యనారాయణ, పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సమాజం నుంచి డ్రగ్స్‌ను బహిష్కరించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): సమాజం నుంచి డ్రగ్స్‌ను బహిష్కరించాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సర్కిల్ ఇనస్పెక్టర్ బి.సత్యనారాయణ అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవాన్ని పురష్కరించుకుని సోమవారం పట్టణంలో పోలీస్‌ఐలాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. సీఐ సత్యనారాయణ ఎస్ఈబీ ఎస్ఐ శ్రీనుబాబు, సిబ్బంది హబీబ్, ట్రాఫిక్ సిబ్బంది, ఆదిత్య డిగ్రీ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. దేవి ఎడ్యూకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు.

మత్తు మందులు కాలకూటవిషం

తాడేపల్లిగూడెం: గంజాయి.కొకైన్,హెరాయిన్ వంటివి విద్యార్థుల పాలిట కాలకూటవిషంగా పరిణమిస్తున్నాయని ఏపీ నిట్ రిజిస్ట్రార్ దినేష్ పి.శంకరరెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవాన్ని పురష్కరించుకుని సోమవారం నిట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరేష్‌కుమార్, కురుమయ్య, వి.సందీప్, కిరణ్ తీపర్తి, కృష్ణమూర్తి, శ్రీనివాసు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన సదస్సు

తణుకు అర్బన్: మాదకద్రవ్యాల వినియోగంగా ద్వారా విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పీవీఎస్ రంజిత్ కుమార్ అన్నారు. ఈ సదస్సులో నామినేటెడ్ మెంబరు ఎం.సుబ్బయ్య, సీనియర్ న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, కె.మునిస్వామి, టి.సత్యనారాయణరాజు, ఎ.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

తణుకు టౌన్: విద్యార్థులు ఒక్క సారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితమంతా బాధపడతారని తణుకు ఎస్ఈబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్ సత్యవతి చెప్పారు. సోమవారం తణుకు శ్రీచిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలను యువత వ్యతిరేకించాలి

తాడేపల్లిగూడెం అర్బన్ : యువత మాదక ద్రవ్యాలను వ్యతిరేకించాలని పట్టణ ఎస్సై బోనగిరి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ ల్యాంప్ ఆర్గనైజేషన్ సభ్యులు, .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఏఆర్‌టి సెంటర్ డాక్టర్ బిఎల్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రవాణాకు యువత అడ్డకట్ట వేయాలి

పెంటపాడు: మాదక ద్రవ్యాలను అరికట్టడంతో పాటు, వాటికి అడ్డుకట్ట వేసేలా విద్యార్థి యువత నడుంబిగించాలని స్పెషల్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) సీఐ సత్యనారాయణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణలు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవాల దుర్వినియోగం, అక్రమరవాణా రోజు పురస్కరించుకొని పెంటపాడు డీఆర్ గోయంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు.